
జహీరాబాద్ మున్సిపల్‌లోని అల్లీపూర్‌లో మాణిక్‌రావు ఎన్నికల ప్రచార ర్యాలీ


జహీరాబాద్‌లోని పస్తాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అభివృద్ధి చూడు..

బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

# బీఆర్‌ఎస్‌కు జైకొట్టు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే జీవితాలు ఆగమే
- సీఎం కేసీఆర్‌తోనే ప్రజా సంక్షేమం
- జహీరాబాద్ మున్సిపాలిటీలో ప్రచారం

జహీరాబాద్, నవంబర్ 19 : కాంగ్రెస్‌కు ఓటేస్తే జీవితాలు ఆగం కావడం ఖాయమని, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు తెలిపారు. ఆదివారం జహీరాబాద్ మున్సిపల్‌లోని అల్లీపూర్, ఫయాజ్‌నగర్, నేతాజీనగర్, ముసానగర్, ఎస్‌బీహెచ్ కాలనీలో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. అల్లీపూర్, ఫయాజ్‌నగర్, నేతాజీనగర్, ముసానగర్, ఎస్‌బీహెచ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణాలను అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తామని, అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో గ్యారెంటీలంటూ జనాన్ని మభ్య పెడుతున్నారని, వారిని నమ్మితే జీవితాలు ఆగమవుతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే రాష్ట్రం పదేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్య రక్షలో రూ.15 లక్షల బీమా కల్పిస్తామన్నారు. అన్నపూర్ణలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని, సౌభాగ్యలక్ష్మిలో మహిళలకు రూ. 3వేలు, పెన్షన్ల పెంపు, రూ.400 గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతు బంధు ఎరానికి రూ. 16వేలు చెల్లించి, అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్నారు. ఎన్నికలో కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని మాణిక్‌రావు కోరారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు హంజా, అక్రం, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

జహీరాబాద్ మున్సిపల్‌లోని పస్తాపూర్‌లో నాయకులు పీఎం పురుషోత్తంరెడ్డి, చెంగల్ రాజశేఖర్, సీఎం అశోక్‌రెడ్డి, నిస్సార్, నర్సింహులు, రాజు తదితరులు ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు.

జహీరాబాద్‌లోని గడిలో బీఆర్‌ఎస్ నాయకులు తంజీం, శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు.

కోహీర్ మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, మాణిక్‌రావును గెలిపించాలని ఓటేయాలని ప్రచారం చేశారు.


జహీరాబాద్ లోని ముసానగర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్


కోహీర్ : దిగ్వాల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు


జహీరాబాద్‌లోని అల్లీపూర్‌లో కారు గుర్తుకు ఓటేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


జహీరాబాద్‌లోని పస్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు పురుషోత్తంరెడ్డి, రాజశేఖర్, అశోక్‌రెడ్డి


జహీరాబాద్ పట్టణంలోని గడిలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన చీల్కేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు


జహీరాబాద్ పట్టణంలోని గడిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు తంజీం, శ్రీకాంత్‌రెడ్డి

## మాణిక్‌రావు గెలుపే లక్ష్యం

- పాదరక్షలు లేకుండా బండి మోహన్ ప్రచారం


జహీరాబాద్‌లోని ఫయజ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బండి మోహన్

జహీరాబాద్, నవంబర్ 19 : బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారు. మాణిక్‌రావు ఎన్నికల్లో గెలిచే వరకు పాదరక్షలు వేసుకోకుండా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తానని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్ తెలిపారు. జహీరాబాద్‌లో పాదరక్షలు వేసుకోకుండా బండి మోహన్ ఆదివారం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశాడు. మాణిక్‌రావు గెలిచే వరకు చెప్పులు వేసుకోనని చెప్పారు. జహీరాబాద్‌లోని బాగారెడ్డిపల్లికి చెందిన మోహన్ తెలంగాణ ఉద్యమకారుడు. ప్రజలు కారు గుర్తుకు ఓట్లు వేసి మాణిక్‌రావును మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహినొద్దీన్, నాయకులు రాకేశ్, శివప్ప, రాజు, సురేశ్, జైపాల్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు


జహీరాబాద్ : మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ఝరాసంగం మండలం చీల్కేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్, నవంబర్ 19 : అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు కోరారు. జహీరాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం ఝరాసంగం మండలం చీల్కేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చీల్కేపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి, అంజిరెడ్డి, వెంకటేశం, బస్వరాజు, లక్ష్మారెడ్డి, తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కోహీర్, నవంబర్ 19 : మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో హనుమాన్ దేవాలయ పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముగింపు వేడుకల్లో భాగంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభయాత్ర చేశారు. డప్పు కళాకారులు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపు కొనసాగింది. బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి దేవతామూర్తులకు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షఫియొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహులు, మాణిక్ ప్రభు, సంగమేశ్వర్, వీరన్న, రంగన్న, అశోక్ పాల్గొన్నారు.


## బీఆర్‌ఎస్ పాటల సీడీ ఆవిష్కరణ

జహీరాబాద్, నవంబర్ 19: జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ విజయానికి గిరిజన సంక్షేమ సంఘం నాయకుడు శ్రీనివాస్ నాయక్ తయారు చేయించిన పాటల సీడీ ని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ఆవిష్కరించారు. జహీరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పాటల సీడీని ఆదివారం మాణిక్‌రావు అవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత వాసునాయక్, నాయకులు పాల్గొన్నారు.


శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పాటల సీడీని అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## మాణిక్‌రావుకు మార్వాడీ సంఘం మద్దతు

జహీరాబాద్, నవంబర్ 19 : పట్టణంలో మార్వాడీలు బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం జహీరాబాద్‌లో మాణిక్‌రావుతో మార్వాడీలు సమావేశమై బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించారు. సమావేశంలో టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, బీఆర్‌ఎస్ నాయకులు జి.గుండప్ప, వెంకటేశంతోపాటు మార్వాడీ సంఘం నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.


టీఎస్ఐటీసీ చైర్మన్ తన్వీర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్న మార్వాడీలు